నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

రాగల మూడు రోజులు మోస్తరు వర్షసూచన..

హైదరాబాద్, ఏప్రిల్ 18: రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉపరితల ద్రోణి విదర్భ నుండి తెలంగాణ మీదగా ఉత్తర మధ్య కర్ణాటక వరకు విస్తరించినట్లు పేర్కొంది. దీంతో రాగల మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 30 నుండి40 కి మీ వేగంతో గాలి వీస్తుందని చెప్పింది. ఉపరితల ద్రోణి సముద్ర మట్టం నుంచి 0.9 కి మీ ఎత్తు వద్ద కొనసాగుతోందని పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వరి చేలు కోతలకు సిద్ధమయ్యాయి.

వరికోత మిషన్లు దిగబడకుండా తిరిగేందుకు వీలుగా మడులకు రైతులు నీరు నిలిపేశారు. మరో ఒకటి రెండు రోజులు వర్షాలు కురవకపోతే ఈ వారంతానికి కోతలు ముమ్మరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. వర్షాలకు తోడు వడగళ్లు కూడా పడితే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయే ప్రమాదం నెలకొంది.

హైదరాబాద్ మంగళవారం 19-4-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 210 పేజీలు:4 వెల: రూ.1/-

మైనారిటీ సంక్షేమశాఖలో ఖాళీల భర్తీపై మంత్రి కొప్పుల సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 18: మైనారిటీ సంక్షేమశాఖలో ఖాళీల భర్తీపై మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. రాష్ట్రంలో 81వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉండగా, వీటిలో మైనారిటీ సంక్షేమ శాఖలో 76, మైనారిటీ గురుకుల విద్యా సంస్థల సొసైటీలో 1445 ఖాళీలు ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. మైనారిటీ సంక్షేమ శాఖలో గ్రూపు -1 కేటగిరిలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి 6, గ్రూపు -2 కేటగిరిలో 10 సహాయ సంక్షేమాధికారి, హాస్ సంక్షేమాధికారి 15, జూనియర్ అసిస్టెంట్లు 28, అకౌంటెంట్లు 4, ఉర్దూ ఆఫీసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు.

అదేవిధంగా మైనారిటీ గురుకుల విద్యా సంస్థల సొసైటీలో 1,445 పోస్టులు ఖాళీలు ఉండగా, వీటిలో 594 టీజీటీ, 414జూనియర్ లెక్చరర్లు, 200 లైబ్రేరియన్లు, 127స్టాఫ్ నర్సులు, 60 ఫిజికల్ డైరెక్టర్లు, 38 క్రాఫ్ట్ టీచర్లు, 12 పీఈటీలు ఖాళీలు ఉన్నట్లు మంత్రి కొప్పులకు అధికారులు వివరించారు. గురుకుల పోస్టులను తెలంగాణ గురుకుల విద్యామండలి (ఖీఇఎః) ద్వారా భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో పోటీ పరీక్షలకు యువతను సంసిద్ధం చేసేందుకు మైనారిటీ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి, ఆయా విషయాల్లో నిపుణులతో ఉచితంగా కోచింగ్ ఇప్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం.. మండే ఎండ, ఉక్కపోతకు కాస్త రిలీఫ్..

హైదరాబాద్, ఏప్రిల్ 18:భాగ్య నగరంలో ఇవ్వాల (సోమవారం) పలు చోట్ల వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, షేక్‌పేట్ నాలా, సూరారం, జీడిమెట్ల, గాజులరామారం, షాపూర్‌నగర్, బహదూర్‌పల్లి, కొంపల్లి, బాచుపల్లి, ప్రగతినగర్, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో వాన కురిసింది. జంట నగరాల పరిధిలో పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి.

ఎండ వేడిమితో అల్లాడిపోతున్న సిటీ జనాలకు వాతావరణం చల్లబడడంతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. కాగా, సోమవారం నుంచి ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. విదర్భ నుంచి తెలంగాణ మీదుగా కర్నాటక వరకు కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

69 కోట్లతో బహదూర్‌పురా ఫ్లై ఓవర్ నిర్మాణం.. నేడుప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18:హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇక్కట్ల నుంచి కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తోంది. ఇందులో భాగంగా పాత బస్తీలోని బహదూర్‌పురా ఫ్లైఓవర్‌ను ఏప్రిల్ 19న మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఈ ఫ్లై ఓవర్‌ని 69 కోట్లతో నిర్మించారు. 780 మీటర్ల ఫ్లైఓవర్ ఆరు లేన్‌లను కలిగి ఉంటుంది. ఇది అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడుతుందని స్థానికులు చెబుతున్నారు. బహదర్‌పురా వద్ద ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌గా ఇది మారుతుంది.

ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను సులభతరం చేయడంలో బహదూర్‌పురా ఫ్లైఓవర్ కీలకంగా మారుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనకుండా కుంటి సాకులా.. కేంద్రంపై మంత్రి హరీశ్‌రావు ఫైర్

సంగారెడ్డి, ఏప్రిల్ 18:: తెలంగాణ వడ్లు కొనకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని కేంద్రం తీరుపై ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. యాసంగిలో మన వద్ద 36లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు.

దేశంలోనే యాసంగిలో అత్యధిక విస్తీర్ణంలో వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి వడ్ల కొనుగోలుపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మీద 4,700కోట్ల రూపాయల భారం పడిందన్నారు. ఈసారి రా రైస్‌గా పట్టిస్తున్నాం కావున వడ్లు తడిస్తే పనికి రావన్నారు.

వడ్లు తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు, అధికారులకు మంత్రి సూచించారు. కొనుగోలు కేంద్రల వద్ద టార్పాలిన్ పట్టాలు ఎక్కువ సమకూర్చుకోవాలి.

వడ్ల కొనుగోలు జరిగే రోజుల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. వడ్లు కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించినా, రైతులకు ఇబ్బందులు కలిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైన చోట ప్రైవేట్ గోదాములు అద్దెకు తీసుకోవాలి. రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

(ఏప్రిల్ 19 ముఖేష్ అంబానీ పుట్టిన రోజు..)

-రాధశ్రీ

సెల్: 9494481210

ఈ-కామర్స్‌పై సత్వరం జాతీయ విధానాన్ని తేవాలి : కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఈ-కామర్స్‌పై కేంద్ర ప్రభుత్వం సత్వరమే జాతీయ విధానాన్ని తీసుకురావాలని తెలంగాణ ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ అండ్ కామర్స్ సమావేశం నగరంలోని శాసనసభ కమిటీ హాలులో జరిగింది. కమిటీ చైర్మన్ విజయ సాయిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు సీనియర్ ఎంపీలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల ప్రతినిధులు, బ్యాంకింగ్, ఈ-కామర్స్ సంస్థలకు చెందిన సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సీఎస్ సోమేశ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు ఇతర శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక, సాఫ్ట్‌వేర్ రంగంలోని విప్లవాత్మక మార్పులను భారతదేశం అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన విధానపరమైన నిర్ణయాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై వేగంగా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈ-కామర్స్‌పై జాతీయపరమైన పాలసీని సత్వరమే తీసుకురావాలన్న కేటీఆర్.. ఇందులో ఈ-కామర్స్‌కు అనుబంధంగా ఉన్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ, మొబైల్ పేమెంట్స్, అత్యుత్తమ ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉండడం వంటి సంబంధిత రంగాలపై విప్లవాత్మకమైన నిర్ణయాలను కేంద్రం ప్రకటించాలన్నారు.

ఈ-కామర్స్, సాంకేతిక రంగాల్లో మార్పులను ఉపయోగించుకోవాలి

సిటిజన్ సర్వీస్ డెలివరీకి సంబంధించి కేంద్రం మరింత చురుగ్గా కదలాలని సూచించారు. ఈ-కామర్స్, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ఉపయోగించుకొని పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులని మనం ఆపడం మానేసి, దాన్ని అందిపుచ్చుకొని ప్రపంచాన్ని లీడ్ చేసే విధంగా భారతదేశాన్ని తయారు చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అయినా అందిపుచ్చుకోవడంలో భారత దేశ ప్రజలు ముందు వరుసలో ఉంటారన్నారు. ఇందుకు ఈ కామర్స్ మినహాయింపు కాదని స్పష్టం చేశారు.

పెద్ద ఎత్తున ఈ-కామర్స్ కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ లిటరసీపైన దృష్టి సారించాలన్నారు. భారత దేశంలోని వివిధ భాషల్లో డిజిటల్ లిటరసీని పెంచే ప్రయత్నం చేయాలని, భారత ప్రభుత్వం చేపట్టిన భారత్ నెట్‌తో పాటు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ ఇంటర్నెట్ వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి వాటికి అవసరమైన ఆర్థికపరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఇంటర్నెట్ ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించినప్పుడు అత్యంత మారుమూల ప్రాంతాల్లోని పౌరులకు కూడా ప్రపంచ స్థాయి పరిజ్ఞానం, సేవలు అందే అవకాశం ఉందన్నారు.

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు చట్టాన్ని తెస్తున్నాం..

తెలంగాణ ప్రభుత్వం సైబర్ నేరాలను అరికట్టే ఉద్దేశంతో నల్సార్ యూనివర్సిటీతో ప్రత్యేకంగా ఒక చట్టాన్ని రూపొందించే ప్రక్రియను ప్రారంభించిందన్నారు. ఇదే అంశంపై జాతీయ స్థాయిలో ఒక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కామర్స్ రంగంపై ఏర్పాటైన పార్లమెంట్ కమిటీ ముందు తెలంగాణ ప్రగతిని కేంద్రం ఎదుట ఉంచడంతో పాటు.. రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎదురవుతున్న వివక్షను మంత్రి కేటీఆర్‌తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా వచ్చిన విభజన హామీలతో పాటు వివిధ పథకాల కింద రావాల్సిన సహాయ సహకారాలను అందించాలని, కేంద్రం శీతకన్ను వేసిందన్నారు.

తెలంగాణ ప్రభుత్వానికి దక్కాల్సిన బయ్యారం స్టీల్ ప్లాంట్ నుంచి మొదలుకొని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నేషనల్ డిజైన్ సెంటర్, ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాల వరకు అనేక హామీలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అడిగిన ఇండస్ట్రియల్ కారిడార్‌లతో పాటు డిఫెన్స్ కారిడార్ ఫార్మాసిటీ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లకు అవసరమైన ఆర్థిక సహాయం వంటి అనేక అంశాలపై కేంద్రం స్పందించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించడంపైన అత్యంత విశ్వాసం కలిగి ఉందని, ఈ దిశగా ఆదిలాబాద్‌లోని సీసీఐని పునరుద్ధరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాజకీయాలకతీతంగా నిర్ణయాలుంటేనే దేశాభివృద్ధి

ఏడున్నర సంవత్సరాలలోనే దేశంలో అత్యంత విజయవంతమైన రాష్ట్రంగా నిలిచిన తెలంగాణకు కేంద్రం ప్రోత్సాహం ఇవ్వడంలో చొరవ చూపడం లేదన్నారు. నిర్ణయాలు రాజకీయాలకు అతీతంగా ఉన్నప్పుడే భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు. తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధి అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని, ఏడున్నర సంవత్సరాలుగా తలసరి ఆదాయంతో పాటు జీఎస్‌డీపీ వంటి అంశాల్లో రెట్టింపు వృద్ధిని నమోదు చేసిందని గుర్తు చేశారు.

తెలంగాణ నుంచి వచ్చే సంపద దేశంలోని ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగం జరుగుతుందన్న అంశం తమకు గర్వకారణంగా ఉందని, అయితే తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మరింత సహకారం అందించాలన్నారు. మేకిన్ ఇండియా నినాదం నిజరూపం దాల్చాలంటే కేంద్ర ప్రభుత్వం మరిన్ని పారిశ్రామిక ప్రోత్సాహకాలతో పాటు విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. దేశంలోని సూక్ష్మ, మధ్యతరహా పారిశ్రామిక రంగానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

దళితబంధు యూనిట్లను పంపిణీ చేసిన మంత్రులు సత్యవతి, ఎర్రబెల్లి

మహబూబాబాద్,ఏప్రిల్ 18:: రాష్ట్రంలో దళితులకు మంచి రోజులు వచ్చాయని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో దళితబంధు లబ్ధిదారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి ఆమె దళితబంధు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ..305 కుటుంబాలకు దళితబంధు పథకం కింద యూనిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ బడ్జెట్ లో ప్రతి నియోజక వర్గానికి 2వేల మందికి ఇవ్వాలని పెట్టుకున్నాం. త్వరలోనే 5,6 వేల మంది లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసిఆర్ అనేక ఆలోచనలు చేసి దళిత బంధు పథకం తెచ్చారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం, సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని పథకాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో సీఎం కేసీఆర్ వంటి నేతను ఎక్కడా చూడలేదన్నారు. దళిత బంధు మీద రాజకీయాలు చేశారు. వేరే కులాలను పురి గొల్పారు.సీఎం కేసీఆర్ దూరదృష్టితో ప్రతి దళిత కుటుంబానికి మూడేళ్లలో 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారని మంత్రి తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, లాభాలనిచ్చే యూనిట్లనే దళితులు తీసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రవంలో ఎంపీ మాలోతు కవిత, జడ్పీ చైర్పర్సన్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, శంకర్ నాయక్ ,హరిప్రియ నాయక్, సీతక్క, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ అ భిలాష అభినవ్, ఆర్డీవో కొమురయ్య పాల్గొన్నారు.

పేగు బంధాన్ని కాపాడాలే తప్ప, తుంచకూడదు: ఉపరాష్ట్రపతి వెంకయ్య

కృష్ణా, ఏప్రిల్ 18:: శాస్త్ర, సాంకేతిక ఫలాలు ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడాలే తప్ప, బానిసలుగా మార్చకూడదని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఉపరాష్ట్రపతి వెంకయ్య విజయవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా వెంకయ్య మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత సవాళ్లకు పరిష్కారాలను అందించే సాంకేతికతను అందించాలన్నారు. ప్రకృతితో మానవుడికి ఉన్న పేగు బంధాన్ని విజ్ఞానం కాపాడాలే తప్ప, తుంచకూడదని సూచించారు. శాస్త్ర సాంకేతికతలు కొన్నివర్గాల కోసమే కాదు, అవి ప్రజల సంఘటిత అభివృద్ధి కోసమని చెప్పారు. శాస్త్ర, పరిజ్ఞానం సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలన్నదే యలవర్తి నాయుడమ్మ ఆకాంక్ష అన్నారు. మహిళా సాధికారత విషయంలోనూ నాయుడమ్మ దృష్టి కోణం ప్రత్యేకమైనదని వెంకయ్యనాయుడు తెలిపారు.

ఆమ్‌వేకి ఈడీ భారీ షాక్.. రూ.757 కోట్లు సీజ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: మల్టీలెవల్ మార్కెటింగ్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్‌వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు దర్యాప్తు సంస్థ ఈడీ భారీ షాకిచ్చింది. సంస్థకు చెందిన రూ.757.77 కోట్లను తాత్కాలికంగా సీజ్ చేసింది. సీజ్ చేసిన ఆస్తుల్లో ల్యాండ్‌తోపాటు తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో కంపెనీకి చెందిన ఫ్యాక్టరీ భవనం ఉన్నాయి. కంపెనీ ప్లాంట్, మెషినరీలు, వాహనాలు, బ్యాంక్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు కూడా జాబితాలో ఉన్నాయని వివరించింది. సీజ్ చేసిన వాటిలో స్థిర, చరాస్థుల విలువ రూ.411.83 కోట్లు కాగా ఆమ్‌వేకి చెందిన 36 బ్యాంక్ ఖాతాలలోని రూ.345.94 కోట్ల నగదు కూడా ఉంది. మార్కెట్‌లో లభ్యమవుతున్న ఇతర ఉత్పత్తులతో పోల్చితే ఆమ్‌వే ఉత్పత్తులు చాలా ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. దీంతో జనాలు నష్టపోతున్నారని వివరించింది. కాగా మల్టీలెవల్ మార్కెటింగ్ నెట్‌వర్క్ ముసుగులో గొలుసుకట్టు మోసాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు రావడంతో ఆమ్‌వేపై మనీల్యాండరింగ్ చట్టాల కింద ఈడీ దర్యాప్తు జరుపుతోంది.

కాగా కంపెనీ 2002-03 నుంచి 2021-22 మధ్యకాలంలో రూ.27,562 కోట్ల వ్యాపారం చేసిందని ఈడీ తెలిపింది. ఇదేకాలంలో భారత్, అమెరికాలోని కంపెనీ డిస్టిబ్యూటర్లు, మెంబర్లకు కమీషన్ రూపంలో రూ.7,588 కోట్ల చెల్లింపులు చేసిందని పేర్కొంది. ఆమ్‌వే ఇప్పటివరకు భారత్‌లో రూ.21.39 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేసిందని వెల్లడించింది. కాగా ఉమ్మడి రాష్ట్రంలో ఆమ్‌వేపై మొదటిసారి సీఐడీ విచారణ జరిపింది. తెలంగాణ పోలీసులు ఆమ్‌వే సీఈవోను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

తెలంగాణ ఉచిత విద్యుత్ లక్ష్యాన్ని కేంద్రం దెబ్బతీస్తోంది: మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18:తెలంగాణ ఉచిత విద్యుత్ లక్ష్యాన్ని కేంద్రం దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో ఊహించని విజయాలు సాధించి, ఉచిత విద్యుత్ అందిస్తుంటే కేంద్రం దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లాలోని టకుమట్ల గ్రామంలో సోమవారం 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

తెలంగాణాలో సాధ్యమైన ఉచిత విద్యుత్.. దేశంలో ఎందుకు సాధ్యం కాదు? అని ఇతర రాష్ట్రాల రైతులు కేంద్రాన్ని నిలదీస్తున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. గుజరాత్‌లో విద్యుత్ అందించలేక పవర్ హాలిడే ప్రకటించారని తెలిపారు. తెలంగాణలో నిరాటంకంగా అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ అందిస్తుంటే కేంద్రం కళ్లు మండుతున్నాయని మండిపడ్డారు. విద్యుత్ రంగంలో దూసుకెళుతున్న తెలంగాణపై కేంద్రం కుట్రలు చేస్తున్నదన్నారు.

ఏకంగా కేంద్ర మంత్రే రంగంలోకి దిగి తెలంగాణకు కరెంట్ దొరకకుండా చేస్తున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు రుణాలు రాకుండా కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. విద్యుత్ ఎక్స్ఛేంజీల్లో కరెంటు కొనకుండా కేంద్రం కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు.

కేంద్ర సర్కారు వివిధ అడ్డంకులు సృష్టించి గ్రిడ్ మీద భారం పడేలా చేస్తున్నదని, విద్యుత్ పంపిణీని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నదని చెప్పారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఆగదని మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు.

మైనింగ్ చట్టాన్ని సవరించి గ్రానైట్ పరిశ్రమలను బతికించండి.. కేటీఆర్‌కు అసోసియేషన్ వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త మైనింగ్ చట్టాన్ని సవరించి గ్రానైట్ పరిశ్రమను బతికించాలని మంత్రి కేటీఆర్ కు పరిశ్రమల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కొంతమంది ప్రతినిధులు సోమవారం అసెంబ్లీ ఆవరణలో మంత్రి కేటీఆర్ ను కలిశారు. భారీగా పెంచిన రాయల్టీ ధరలతో పరిశ్రమలు నడపలేని పరిస్థితి వచ్చిందని వారు వాపోయారు. కొత్త క్వారీల లీజులు, పర్యావరణ అనుమతులు ఇప్పించి, పారిశ్రామిక తెలంగాణ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. సంక్షోభం నుంచి గ్రానైట్ రంగాన్ని బయటపడేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

అసోసియేషన్ వినతిపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీఎం కేసీఆర్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ను కలిసిన వారిలో గ్రానైట్ పరిశ్రమ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి), సభ్యులు టి. రవీందర్ రావు, శ్రీధర్, తమ్మినేని వెంకట్రావు, మంకెన శేఖర్, ఫెమా అధ్యక్షుడు సి. ఎస్. రావు, క్రషర్ మిల్లర్ల సంఘం ప్రతినిధి కుమార్ రాజు ఉన్నారు.

ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్ మనోజ్ పాండే.. ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:భారత ఆర్మీ తదుపరి చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే నియమితులయ్యారు. 29వ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ఏప్రిల్ 30వ తేదీన తన పదవీకాలాన్ని పూర్తి చేయనున్నారు. కాగా, తర్వాత కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుండి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అయిన మొదటి అధికారి అవుతారు. ఆర్మీ స్టాఫ్ తదుపరి చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండేను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అని రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి, పాండే డిసెంబర్ 1982లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ లో నియమితులయ్యారు. జమ్మూ, కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే ఇంజనీర్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించారు.

ఆపరేషన్ పరాక్రమ్, పశ్చిమ సరిహద్దులో పెద్ద ఎత్తున దళాలు, ఆయుధాల సమీకరణ, డిసెంబర్ 2001 పార్లమెంటుపై జరిగిన ఉగ్రదాడి తరువాత భారతదేశం, పాకిస్తాన్‌లను యుద్ధం చేసే దాకా తీసుకువచ్చింది. తన 39 ఏళ్ల సైనిక జీవితంలో లెఫ్టినెంట్ జనరల్ పాండే వెస్టర్న్ థియేటర్‌లో ఇంజనీర్ బ్రిగేడ్‌కు, ఎల్‌ఓసి వెంబడి పదాతిదళ బ్రిగేడ్‌కు, లడఖ్ సెక్టార్‌లోని పర్వత విభాగానికి.. ఈశాన్య భాగంలో ఒక కార్ప్స్ కు నాయకత్వం వహించారు. ఈస్టర్న్ కమాండ్ బాధ్యతలు చేపట్టకముందు అండమాన్, నికోబార్ కమాండ్ కమాండర్-ఇన్-చీఫ్ గా కూడా ఉన్నారు.

మెట్రో స్టేషన్‌లలో ప్రయాణికులకు అందుబాటులో ఈ-ఆటోలు..

హైదరాబాద్, ఏప్రిల్ 18: మెట్రో రైల్ యాజ మాన్యం ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తోంది. నగరంలోని మూడు మార్గాల్లో సేవలందిస్తున్న మెట్రో రైల్ సరీసులు కోవిడ్ కాలంలో కునారిల్లినప్పటికీ ఆ తరాత క్రమ క్రమంగా గాడిన పడుతోంది. గడచిన రెండు, మూడు మాసాలుగా మెట్రో రైళ్ళన్నీ ప్రయాణి కులతో కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రయాణీ కులకు మరింత సేవలు అందించేందుకు హెచ్ఎంఆర్ఎల్ అధికారులు సిద్ధమ య్యారు. మెట్రో రైలు దిగగానే ప్రయాణీకులు గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఎలక్ట్రిక్ ఆటోలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి అందు బాటులోకి వస్తే మెట్రోరైలు దిగగానే గమ్యస్

డిజిటలైజేషన్‌లో నైపుణ్యాలే కనీస అర్హతలు

"నైపుణ్యాలను సరైన ధరకు అమ్ముకోవాలని, ఆత్మను అంతరాత్మను ఎన్నటికీ అమ్ముకోరాదు" అన్నారు నాటి అమెరికా అధ్యక్షులు అబ్రహామ్ లింకన్. జీవితానికి గుర్తింపునిచ్చేది విజ్ఞాన వివేకాలు. ఆకర్షణీయ జీతానికి మూలం వ్యక్తిగత, ఉద్యోగ సాధన నైపుణ్యాలతో ఎదగటం. ఉద్యోగం సాధించిన పిదప వేతన విషయం చర్చకు వస్తుంది. శాస్త్రసాంకేతిక ప్రతిభతో పాటు జీవన నైపుణ్యాలు అలవర్చుకోవటం ముఖ్యమైన అంశంగా మారిన డిజిటల్ కాలమిది. ఈ అంశాల్లో మన పరిజ్ఞానాన్ని బట్టి మాత్రమే వార్షిక వేతనము, ఉద్యోగ హోదా ఆధారపడి ఉంటాయి. నైపుణ్య సంపద గల వారి వెంట ధనం, గౌరవం, హోదా వస్తాయి. అత్యున్నత నైపుణ్యాలు ప్రదర్శించే యువత కోరుకున్న వేతనాన్ని ఇచ్చేందుకు సంస్థలు సంకోసించవు. వేతనాన్ని యాచించక, శాసించి పొందే స్థితి ఉండాలి. అలా మన వేతనాన్ని మనమే డిమాండ్ చేసుకునేందుకు నైపుణ్యాలు దోహదపడతాయి.

విద్యార్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ సాధన కష్టమైన పోటీ ప్రపంచంలో ఉన్నాం. వ్యక్తిగత, సాంకేతిక, శాస్త్ర నైపుణ్యాలు మాత్రమే ఉద్యోగ ఎంపికకు, ఎదుగుదలకు ఉపయోగపడతాయి. నిరంతరం నైపుణ్యాలను సానబెట్టుకుంటూ ముందుకు సాగాలి. గెలవాలనే ప్రగాఢ వాంఛలోంచి విజయ ప్రస్థానం ప్రారంభమవుతుంది. మనం ఎంచుకున్న రంగంలో అగ్రస్థానంలోకి దూసుకుపోయే మార్గాలను అన్వేషించుకుంటూ అడుగులు ముందుకు వేయాలి. ప్రతి రోజు కొత్తదనాన్ని కోరుకోవాలి. నేటి ప్రయత్నం విఫలమయినా, అది రేపటి గెలుపుకు పునాది అవుతుందని గుర్తుంచుకోవాలి. వైఫల్యంలోంచి గెలవాలనే కసి జనించి, నిరాశ దూరం కావాలి. నైపుణ్యాల్లో నిష్ణాతులయిన వారందరిలో ఆత్మవిశ్వాస నిధి కనిపిస్తుంది. ప్రతి అడుగు, మాట, చేతలో ఆత్మవిశ్వాసం ఉట్టిపడుతుంది. విజేతలందరిలో అంతర్గత, బాహ్య లక్షణాలు విలక్షణంగా ఉంటాయి. ఆత్మసంతృప్తి, సఫలీకృత భావం, అర్థవంత భావన, మనశ్శాంతి, ఆనందం, భద్రత, ఆత్మవిశ్వాసం లాంటివి అంతర్గత గుర్తింపులు అవుతాయి. వేతన సవరణ, ప్రశంస, ప్రత్యేక గుర్తింపు, ప్రతిష్ట, ఆశావహ జీవన విధానం లాంటివి బాహ్య లక్షణాలుగా వ్యక్తమవుతాయి.

వృత్తి ఉద్యోగాల్లో రాణించటానికి 90% నమ్మకంగా విధి నిర్వహించడం, 10% సంభాషణా చతురత ఉపయోగపడతాయి. ఉద్యోగంలో రాణించటానికి పని పట్ల అంకితభావం, లక్ష్యంపై గురి, అవసర నైపుణ్యాలు, మానవీయ సంబంధాలు, తెలుసుకోవాలనే తపన, గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకోవటం, నమ్మకాన్ని చూరగొనడం, సమస్యకు పరిష్కారం వెతకటం, ప్రతిబంధకాలను అధిగమించింటం, ప్రేరణాత్మకంగా ఉండటం, వ్యతిరేక భావాలను గౌరవించి ఒప్పించటం, వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకోవటం, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎదగటం, తరాల మధ్య అంతరాన్ని గమనించటం, మన దృక్పథమే మన విజయాన్ని నిర్ణయిస్తుందని నమ్మటం అంశాలు దోహదపడతాయి.

ఒక చిన్న సంఘటనను గమనిద్దాం. ఇద్దరు యువకులను పిలిచిన యజమాని వారికి కొన్ని పుస్తకాలను ఇస్తూ ఒక గ్రామంలో అమ్మమంటాడు. మె?దటి యువకుడు గ్రామాన్ని కలియ తిరిగి గ్రామస్థులందరు నిరక్షరాసులని గమనిస్తాడు. వెంటనే తన యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామస్థులందరు నిరక్షరాస్యులని, పుస్తకాలమ్మటం అసాధ్యమంటాడు. రెండవ యువకుడు ఈ గ్రామాన్ని చూసి ఆనందంతో యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామంలో పుస్తకాలకు రాబోయే రోజుల్లో మంచి మార్కెట్ ఉంటుందని అంటాడు. గ్రామస్థులందరినీ అక్షరాస్యులను చేస్తూ, చదువుకోవాలనే వాంఛను రగిలించుట ద్వారా పుస్తకాలను విక్రయించవచ్చని అంటాడు. ఒకే సందర్భానికి ఇద్దరి స్పందన విభిన్నంగా ఉంది. మనం రెండవ వ్యక్తిలా ఆలోచించటం అలవర్చుకోవాలి.

గెలుపు ఓటములను నిర్ణయించే అంశాలుగా మానసిక దృఢత్వం కలిగిన దృక్పథం, లక్ష్య ఛేదనలో స్పష్టతతో పాటు ప్రగాఢ ఆశయ సాధనా వాంఛ, కలల్ని సాకారం చేసుకుకోవాలనే ప్రయత్నాలు పేర్కొనబడినవి. ప్రతి వ్యక్తిలో అనంతశక్తి దాగి ఉంది. అందరూ అనుకున్నది సాధించగలరు. తమ సామర్థ్యాన్ని గుర్తించి కార్యసాధనకు ఉపక్రమించాలి. విజయకాంక్ష ఉన్న వారికి గెలుపుదారి స్పష్టంగా కనిపిస్తుంది. మన సాహచర్యము ఆశావహులతో ఉండేలా చూసుకోవాలి. సానుకూల ఆలోచనలు కలిగిన వారు సగం విజయం సాధించినట్లే. గెలుపోటములతో సానుకూల దృక్పథం సమీప సంబంధాన్ని కలిగి ఉంచింది. సానుకూల ఆలోచనలతో దినచర్యను ప్రారంభించాలి. విజేతలుగా నిలిచేందుకు కావలసిన అలవాట్లను చేసుకోవాలి. క్రమశిక్షణతో ప్రయత్నించని వారు ఓటమితో చతికిల పడతారు. విజేతల మార్గాలను వెక్కిరించే వారు పరాజితులే అవుతారు. పరాజితు విమర్శలను లెక్కచేయక ముందుకు సాగేవారే విజేతలు. విజేతలు వేకువజామున నిద్ర లేచి విజయానికి బాటలు వేసుకుంటారు. పరాజితులు సూర్యోదయం అనంతరం నిద్ర లేచి బద్దకానికి బానిసలవుతారు.

ఓలంపిక్ పతక విజేతల వెనక రెండు దశాబ్దాల కఠోర శ్రమ దాగి ఉంటుంది. వంద మీటర్ల పరుగు పందెంలో ఒక్క క్షణమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. ఒక్క అడుగు ముందు వేయటానికి ఇరవయ్యేళ్ల అభ్యాసం దోహదపడుతుందని మరువ రాదు. ఏ పనిని ఎప్పుడు, ఎందుకు, ఎలా చేయాలో తెలిసి క్రమశిక్షణతో శ్రమించే జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. మంచి పేరు దశాబ్దాల క్రమశిక్షణ పుణ్యంగా జనిస్తుంది. చెడు పేరు క్షణాల్లో దావానంలా వ్యాపిస్తుంది. నైపుణ్యాలు నేర్చుకోవటం ఈత నేర్చుకోవటం లాంటిది. ఒక్కసారి అవగాహన కలిగితే జీవితాంతం ఆ నైపుణ్యాలు మన వెంట వస్తూ, పలు సందర్భాల్లో మనల్ని ఆదుకుంటాయి. నేటి ఆధునిక డిజిటల్ యుగంలో వ్యక్తిత్వ వికాస పరిమళాలు, సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్ర విజ్ఞానంలో లోతైన అవగాహన కలిగిన యువతకు ఆకాశమే హద్దు. అర్హతలను కలిగి ఉందాం, ఆకర్షణీయ జీవితాలను ఆస్వాదిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సినీ అసిస్టెంట్ డైరెక్టర్ హాథిరామ్ అరెస్ట్ - 190కిలోల గంజాయి స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 18:హైదరాబాద్ లో సినీ అసిస్టెంట్ డైరెక్టర్ హాథిరామ్ అరెస్ట్ అయ్యారు. సినీ ఆర్టిస్టులకు గంజాయి సరఫరా చేస్తున్నాడు హాథిరామ్.190కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా హాథిరామ్ తో పాటు ఆరుగురుని పోలీసులు అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నాడు. కురుక్షేత్రం,యుద్ధం శరణం గచ్చామి చిత్రాలకి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశాడు హాథిరామ్. కర్నాటక నుంచి కారులో గంజాయిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తా-మంత్రి విడదల రజని

అమరావతి, ఏప్రిల్ 18:ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు విడదల రజని. ఈ మేరకు సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆమె మాట్లాడుతూ..సీఎం జగన్ ఏపీ వైద్య రంగాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వస్తామని, నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏపీలో బీసీలకు జగన్ ఎవ్వరూ ఇవ్వనంత ప్రాధాన్యం ఇచ్చారని ఆమె అన్నారు. బీసీలు ఎప్పటికీ జగన్ వెంటే ఉంటారని చెప్పారు. కాగా, తెలంగాణకు చెందిన రజని హైదరాబాద్‌లో పుట్టి, అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కుమారస్వామిని వివాహం చేసుకున్నారు. 2018లో ఆమె వైఎస్సార్‌సీపీలో చేరి, 2019లో చిలకలూరిపేట ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడికి వైభవంగా చక్రస్నానం

తిరుమల, ఏప్రిల్ 18:: ఏపీలోని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు సోమవారం పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారిని తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్‌ని పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకాలు చేయించారు.అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రమణప్రసాద్, ఏఈవో సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ పి.వెంకటేశయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లాలో టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నిజామాబాద్, ఏప్రిల్ 18: టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి భారీగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జిల్లాలోని ఇందల్వాయి మండలంమల్లాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బీజేపీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి బాజిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీఆర్ఎస్‌లో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, సీనియర్ నాయకులు కృష్ణ, మల్లాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాము, ఎంపీటీసీ సరిత, సంపల్లి సర్పంచ్ మోహన్ రెడ్డి, పులి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ కమాండర్ల సమావేశం ఏప్రిల్ 22 వరకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ఆర్మీ కమాండర్ల సమావేశం 18 నుండి 22 ఏప్రిల్ 2022 వరకు న్యూఢిల్లీలో షెడ్యూల్ చేయబడింది. ఆర్మీ కమాండర్స్ కాన్ఫరెన్స్ అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ మరియు అక్టోబర్‌లలో జరిగే అపెక్స్ స్థాయి ద్వివార్షిక కార్యక్రమం. ఈ సదస్సు సంభావిత స్థాయి చర్చల కోసం ఒక సంస్థాగత వేదిక. భారత సైన్యానికి సంబంధించిన ముఖ్యమైన విధాన నిర్ణయాలు తీసుకోవడంతో ఈ సమావేశం ముగుస్తుంది.

కాన్ఫరెన్స్ సందర్భంగా భారత సైన్యం యొక్క సీనియర్ నాయకత్వం క్రియాశీల సరిహద్దుల వెంబడి కార్యాచరణ పరిస్థితిని సమీక్షిస్తుంది.

మొత్తం సంఘర్షణలో బెదిరింపులను అంచనా వేస్తుంది మరియు సామర్థ్య అభివృద్ధి డ కార్యాచరణ సంసిద్ధత ప్రణాళికలపై మరింత దృష్టి పెట్టడానికి అవసరమైన విశ్లేషణను చేపడుతుంది. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చలు, స్వదేశీకరణ ద్వారా ఆధునీకరణ, సముచిత సాంకేతికతను ప్రవేశపెట్టడం మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం యొక్క ఏదైనా ప్రభావంపై అంచనా వేయడం వంటివి కూడా షెడ్యూల్ చేయబడ్డాయి.

భారతీయ సైన్యంలో పనులు మెరుగుపరచడం, ఆర్థిక నిర్వహణ, ఈ-వాహనాలను ప్రవేశపెట్టడం మరియు డిజిటలైజేషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలతో పాటు ప్రాంతీయ కమాండ్‌లు స్పాన్సర్ చేసిన వివిధ ఎజెండా పాయింట్‌లను సీనియర్ కమాండర్‌లు చర్చిస్తారు. సదస్సులో భాగంగా, ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఏడబ్ల్యూఈఎస్) మరియు ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ ఫండ్ (ఏజీఐఎఫ్) యొక్క బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశాలు నిర్వహించబడతాయి.

గౌరవనీయులైన రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 21 ఏప్రిల్ 2022న సీనియర్ కమాండర్‌లతో సంభాషించి కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తారని భావిస్తున్నారు. ఎంఓడీ ఇంటరాక్షన్ సెషన్ సమయంలో భారత సైన్యం యొక్క సీనియర్ నాయకత్వానికి సైనిక విభాగం యొక్క సీనియర్ అధికారులతో సంభాషించడానికి ఈ సమావేశం ఒక అధికారిక వేదిక.

కేషోద్-ముంబై మార్గంలో ఆర్సీఎస్ ఉదాన్ కింద విమాన సర్వీసు ప్రారంభం

గుజరాత్‌లో 2 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు : శ్రీ సింధియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్సీఎస్ ఉదాన్ కింద కేషోద్-ముంబై మార్గంలోపౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిన్న (16.04.2022) విమాన సర్వీసును ప్రారంభించింది. ఉదాన్ ఆర్సీఎస్-41 లో ఈ మార్గం అలయన్స్ ఎయిర్‌కు లభించింది.. ఈ మార్గంతో కలుపుకుని ఉడాన్-ఆర్‌సిఎస్ పథకం కింద విమానాలు నడుస్తున్న మార్గాల సంఖ్య 417కి చేరింది.

కేషోద్-ముంబై సర్వీసు ప్రారంభ కార్యక్రమంలో విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా, ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర భాయ్ పటేల్, గుజరాత్ రోడ్లు భవనాలు పౌర విమానయాన, పర్యాటక తీర్థయాత్ర శాఖ మంత్రి శ్రీ పురేష్ మోదీ, గుజరాత్ పశు సంవర్ధక శాఖ సహాయ మంత్రి శ్రీ దేవభాయ్ మలం, పోర్‌బందర్ పార్లమెంటు సభ్యుడు శ్రీ రమేష్ ధడుక్, శ్రీ రాజేష్ చుడాసమా, జునాగఢ్-గిర్ సోమనాథ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ జవహర్ చావ్డా, మానవదర్ శాసనసభ సభ్యుడు శ్రీ బాబు భాయ్ బోఖిరియా, పోర్ బందర్ శాసనసభ సభ్యులు శ్రీ రాజీవ్ బన్సల్, పౌర విమానయాన మంత్రిత్వ కార్యదర్శి శ్రీమతి ఉషా పాధీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వినీత్ సూద్, అలయన్స్ ఎయిర్ సీఈఓ మరియు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ , ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు అలయన్స్ ఎయిర్ కి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ మార్గంలో విమానయాన సంస్థ బుధ, శుక్ర, ఆదివారాల్లో వారానికి మూడు సార్లు విమానాలు నడుపుతుంది. మరియు ఈ మార్గంలో తక్కువ దూరం ప్రయాణించే విమానాల కోసం రూపొందించిన ఏటీఆర్ 72-600, 70-సీట్ల టర్బో ప్రాప్ తరహా విమానాలను సంస్థ ఉపయోగిస్తుంది. ఉడాన్ కింద కేశోద్‌ను ముంబైకి అనుసంధానం చేసిన మొదటి సంస్థగా అలయన్స్ ఎయిర్ గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా గుజరాత్‌లో ప్రత్యేకించి మన చరిత్రలో స్థానం పొందిన కేషోద్ నుంచి విమాన సర్వీసులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీకి ప్రీతిపాత్రమైన ప్రాంతాన్ని ఈ రోజు ప్రారంభించిన కొత్త ఉడాన్ సర్వీస్ దేశ ఆర్థిక రాజధానికి అనుసంధానం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. కేషోద్ సమీపంలో 2 ప్రసిద్ధ ప్రపంచ-ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణలు - సోమనాథ్ ఆలయం మరియు గిర్ నేషనల్ పార్క్ ఉన్నాయని అన్నారు. కొత్త మార్గాన్ని ప్రారంభించడంతో పర్యాటకులు ఈ రెండింటినీ సులభంగా సందర్శించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇంతేకాకుండా కేశోద్‌లో పనిచేస్తున్న ఫర్నిచర్, టెక్స్‌టైల్, కెమికల్స్, సిమెంట్ మొదలైన వివిధ పరిశ్రమలు కూడా కొత్త విమాన మార్గం ప్రారంభం వల్ల ప్రయోజనం పొందుతాయని శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా వివరించారు. గుజరాత్‌లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికలను శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా వివరించారు. ''ఈరోజు కొత్త విమాన మార్గాన్ని ప్రారంభించడమే కాకుండా, మేము కేశోద్‌ను రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్‌తో అనుసంధానం చేస్తాం. ఈ సంవత్సరం వేసవి షెడ్యూల్‌లో భారతదేశంలోని 3 నగరాలు అమృత్‌సర్, ఆగ్రా మరియు రాంచీలకు అహ్మదాబాద్ నుంచి విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి. అదేవిధంగా పోర్‌బందర్ మరియు రాజ్‌కోట్ నుంచి ముంబైకి విమాన సేవలు అందుబాటులోకి వచ్చాయి. హిరాసర్ మరియు ధోలేరాలో 2 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఎర్రపాటు అవుతాయి. వీటిలో వరుసగా సంవత్సరానికి 23 లక్షల మంది ప్రయాణికులు, 30 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. హిరాసర్ విమానాశ్రయానికి 1405 కోట్ల రూపాయలు, ధోలేరా విమానాశ్రయానికి 1305 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి" అని మంత్రి వివరించారు. . పోర్‌బందర్- ఢిల్లీని కలుపుతూ ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గం ఏప్రిల్ 27న ప్రారంభమవుతుందని పౌర విమానయాన శాఖ మంత్రి వెల్లడించారు.

కేశోద్ విమానాశ్రయం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉంది. విమానాశ్రయం 1980ల చివరలోసేవలను అందించేందుకు విమానాశ్రయంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి పునరుద్ధరించారు . గత 21 ఏళ్ల నుంచి ఈ విమానాశ్రయంలో వాణిజ్య విమానాలు దిగడం లేదు.రన్‌వే పునరుద్ధరణ, ఎయిర్‌క్రాఫ్ట్ క్రాష్ ఫైర్ టెండర్,, టెర్మినల్ బిల్డింగ్‌తో సహా కొత్త సివిల్ ఎన్‌క్లేవ్, రెండు ఏటీఆర్ -72 రకాల విమానాల కోసం అప్రాన్ మరియు లింక్ టాక్సీవే మొదలైన వాటి కోసం కేశోద్ విమానాశ్రయాన్ని 25 కోట్ల రూపాయల ఖర్చుతో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసింది.

ఏప్రిల్ 20 వరకు ప్రధానమంత్రి గుజరాత్ సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ఏప్రిల్ 18 నుంచి 20 తేదీల మధ్యన ప్రధానమంత్రి గుజరాత్ సందర్శిస్తున్నారు. 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు గాంధీనగర్ లో పాఠశాలల కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శిస్తారు. 19వ తేదీ ఉదయం 9.40కి బనస్కాంతలోని దియోదర్ లో సంకుల్ వద్ద బనస్ డెయిరీకి శంకుస్థాపన చేసి పలు అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. మధ్యాహ్నం 3.30కి జామ్ నగర్ లో ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ కు శంకుస్థాపన చేస్తారు. 20వ తేదీ ఉదయం 10.30కి గాంధీనగర్ లో గ్లోబల్ ఆయుష్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ సదస్సును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.30కి దహోద్ లో జరుగనున్న ఆదిజాతి మహా సమ్మేళన్ లో పాల్గొనడంతో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

18వ తేదీ సాయంత్రం 6 గంటలకు గాంధీనగర్ లోని పాఠశాలల కమాండ్, కంట్రోల్ వ్యవస్థను ప్రధానమంత్రి సందర్శిస్తారు. ఈ కేంద్రం 500 పైగా పాఠశాలల్లోని గణాంకాలను ఏటా సేకరించి బిగ్ డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతిక మాధ్యమాలను ఉపయోగించుకుని విద్యార్థుల అభ్యాస ఫలితాలను పెంచేందుకు దోహదపడే విధంగా సిద్ధం చేస్తుంది. అలాగే రోజూ పాఠశాలల్లోఉపాధ్యాయులు, విద్యార్థుల ఆన్ లైన్ అటెండెన్స్ ట్రాక్ చేయడంలోసహాయపడుతుంది. విద్యార్థుల అభ్యాస ఫలితాలను నిర్దిష్ట గడువులో, సంగ్రహంగా పరీక్షిస్తుంది. ఈ కమాండ్, కంట్రోల్ ను అంతర్జాతీయ అత్యుత్తమ ప్రమాణాల కేంద్రంగా ప్రపంచబ్యాంకు గుర్తితంచడంతో పాటు ఈ కేంద్రాన్ని సందర్శించి నేర్చుకోవాలని ఇతర దేశాలను కూడా ఆహ్వానిస్తుంది.

బనస్కాంత జిల్లాలోని దియోదర్ వద్ద రూ.600 కోట్ల పెట్టుబడితో నిర్మించిన కొత్త డెయిరీ సముదాయాన్ని, బంగాళాదుంపల ప్రాసెసింగ్ ప్లాంట్ ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. ఇది పూర్తిగా కొత్త ప్రాజెక్టు. ఇది రోజువారీ 30 లక్షల లీటర్ల పాలు ప్రాసెసింగ్ చేయడంతో పాటు 80 టన్నుల వెన్న, ఒక లక్ష లీటర్ల ఐస్ క్రీమ్, 20 టన్నుల కండెన్స్ డ్ పాటు (ఖోయా), 6 టన్నుల చాకొలేట్ తయారుచేస్తుంది. ఇందులోని బంగాళాదుంపల ప్రాసెసింగ్ ప్లాంట్ ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఆలూ టిక్కీ, పాటీలు వంటి పలు బంగాళా దుంపల ప్రాసెస్డ్ ఉత్పత్తులు తయారుచేస్తుంది. వాటిలో చాలా ఇతర దేశాలకు ఎగుమతి అవుతాయి. ఈ ప్లాంట్లు స్థానిక రైతులను సాధికారం చేయడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి.

బనస్ కమ్యూనిటీ రేడియో స్టేషన్ ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. రైతులకు వ్యవసాయం, పశుపోషణ సంబంధిత కీలకమైన శాస్త్రీయ సమాచారం అందించేందుకు ఈ కమ్యూనిటీ రేడియో స్టేషన్ ఏర్పాటు చేశారు. 1700 పైగా గ్రామాలకు చెందిన 5 లక్షల మందికి పైగా రైతులను ఈ రేడియో స్టేషన్ అనుసంధానం చేస్తుందని భావిస్తున్నారు.పాలన్ పూర్ ప్లాంట్ లో చీజ్ ఉత్పత్తుల చీజ్ ఉత్పత్తుల తయారీ కేంద్రం విస్తరణ సదుపాయాలు ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. గుజరాత్ లోని దామాలో నిర్మించిన ఆర్సానిక్ ఎరువులు, బయోగ్యాస్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తారు.

జామ్ నగర్ లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేస్తున్న ప్రపంచ సాంప్రదాయిక వైద్య కేంద్రానికి (జిసిటిఎం) 19వ తేదీ మధ్యాహ్నం 3.30కి మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జగన్నాథ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ ఘెబ్రెయాసస్ సమక్షంలో ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ప్రపంచంలో సాంప్రదాయిక వైద్యానికి ఏకైక ప్రపంచ శ్రేణి కేంద్రం జిసిటిఎం. ఇది ప్రపంచ వెల్ నెస్ కు అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తుంది.

గుజరాత్ లోని గాంధీనగర్ లో మహాత్మామందిర్ లో జరుగనున్న ప్రపంచ ఆయుష్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ సదస్సును 20వ తేదీ ఉదయం 10.30 గంటలకు మారిషస్ ప్రధానమంత్రి, ప్రపంచ ఆరోగ్య సంస్థ డిజి సమక్షంలో ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 5 ప్లీనరీ సెషన్లు, 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 6 వర్క్ షాపులు, 2 సింపోజియంలు జరుగుతాయి. 90 మంది ప్రముఖ వక్తలు, 100 మంది ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటారు. ఈ సదస్సు పెట్టుబడుల సామర్థ్యాన్ని వెలుగులోకి తేవడంతోపాటు ఇన్నోవేషన్, పరిశోధన డ అభివృద్ధికి ఉత్తేజం ఇచ్చి, స్టార్టప్ వ్యవస్థ, వెల్ నెస్ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది. పరిశ్రమ ప్రముఖులు, విద్యావేత్తలు, స్కాలర్లు అందరికీ ఒక వేదికపైకి తెచ్చి భవిష్యత్ సహకారానికి ఆలవాలంగా నిలుస్తుంది.దహోద్ లోని ఆదిజాతి మహాసమ్మేళన్ లో ప్రధానమంత్రి

20వ తేదీ మధ్యాహ్నం 3.30కి ప్రధానమంత్రి దహోద్ లో జరుగనున్న ఆదిజాతి మహాసమ్మేళన్ కు హాజరై రూ.22,000 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 2 లక్షల మందికి పైగా ఈ సమ్మేళన్ ను వీక్షిస్తారని అంచనా.

రూ.1,400 కోట్లకు పైగా విలువ గల ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. రూ.840 కోట్లతో నర్మదా నదిపై నిర్మించిన దహోద్ జిల్లా దక్షిణ ప్రాంతీయ నీటి సరఫరా పథకాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. దహోద్ జిల్లాలోని 280 గ్రామాలు, దేవగఢ్ బరియా నగరం నీటి అవసరాలు ఇది తీర్చుతుంది. అలాగే దహోద్ స్మార్ట్ సిటీకి చెందిన రూ.335 కోట్ల విలువ గల ఐదు ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) భవనం, తుపాను నీటి డ్రైనేజి వ్యవస్థ, మురుగునీటి పారుదల వసతులు, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ, వాన నీటి

అన్ని మతాలను గౌరవించడమే హైదరాబాద్ సంస్కృతి : ఎమ్మెల్యే దానం

హైదరాబాద్, ఏప్రిల్ 18: తమ మతవిశ్వాసాలను ఆచరించడంతో పాటు అన్ని మతాలను గౌరవించడమే హైదరాబాద్ సంస్కృతి అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని దేవరకొండబస్తీ, రోడ్ నెం 10లోని మజీదు వద్ద ఆదివారం రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం మాట్లాడుతూ.. గంగా జమునా తెహజీబ్‌కు నిజమైన నిర్వచనంగా హైదరాబాద్ ప్రజలు జీవిస్తున్నారని అన్నారు.

అన్ని మతాల్లో పేదలున్నారని, అలాంటి పేదలకు పండుగల ఆనందాన్ని పంచడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మతాలమధ్యన చిచ్చుపెట్టే వారిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్,నాయకులు జావేద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న సీఎం కేసీఆర్ : మంత్రి జగదీష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 18: : కార్పొరేట్‌కు దీటుగా సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మండలం తుక్కుపురం గ్రామంలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలను తరగతి గదులను పరిశీలించిన మంత్రి మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..విద్యతో మనిషి జీవితాల్లో వెలుగులు నింపొచ్చని ఆయన తెలిపారు. విద్యను పెట్టుబడిగా పెడితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని నిరూపించిన మహనేత బాబసాహెబ్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.

దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీలకు ఉన్నత విద్యను అందించేందుకు గాను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 1000 పైగా గురుకులాలు ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇన్ని గురుకులాలు నెలకొల్పిన రాష్ట్రంగా యావత్ దేశంలోనే తెలంగాణా రాష్ట్రం రికార్డ్ సృష్టించిందన్నారు. అంతే గాకుండా ఆర్థిక భారం ఇతరత్రా కారణాలతో ఇంటర్ పైన విద్యకు స్వస్తి చెప్పే మహిళల డ్రాపౌట్స్ ను అధిగమించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 33 మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని మంత్రి జగదీష్ రెడ్డి సూచించారు.

ప్రజా ఫిర్యాదులకు వేగంగా పరిష్కారం చూపాలి.. : కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, ఏప్రిల్ 18: ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులు పై అధికారులు సత్వర పరిష్కార మార్గాలు చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ చాంబర్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, అర్జీదారుల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మిషన్ మోడ్ లో పరిష్కరించాలని ఆయన అన్నారు.

ప్రజావాణి లో భూ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే ఫిర్యాదులు, వినతుల పై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ధరణి కి వచ్చే దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కాగా సోమవారం ప్రజావాణి లో మొత్తం 27 ఫిర్యాదులు, వినతులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

నరసింహ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 18:నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తండ్రి నరసింహ మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు జగదీష్ రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చిరుమర్తి నరసింహ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. కాగా, ఎమ్మెల్యే లింగయ్య తండ్రి నర్సింహ(75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. నార్కట్‌పల్లి కామినేని దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. రెండు రోజుల కిందట ఆరోగ్యం మరింత విషమించడంతో సోమవారం మధ్యాహ్నం నర్సింహ తుది శ్వాస విడిచారు.

వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌చే ప్లాస్టిక్ పరిశ్రమలో అత్యధిక పనితీరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు భారతీయ ప్లాస్టిక్ పరిశ్రమ ప్రస్తుత స్థాయి నుంచి రూ. 3 లక్షల కోట్ల ఆర్థిక కార్యకలాపాలకు రూ. 4-5 ఏళ్లలో 10 లక్షల కోట్ల వృద్ధి సాధిస్తుందని, ప్లాస్టిక్ పరిశ్రమ నుంచి ఇది జాతీయ సేవ అని మంత్రి చెప్పారు; ఇది కనీసం 1 - 1.5 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తుంది, ఇది దేశ అభివృద్ధికి దోహదమవుతుంది.

ఈరోజు ముంబైలో ప్లాస్టిక్స్ ఎక్స్‌పోర్ట్ ప్రచార మండలి (ఖఒఇచీఅఔఅఒ) అపెక్స్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ ట్రేడ్ బాడీ 'ఎగుమతి ఎక్సలెన్స్ అవార్డ్స్ 2017-2021'ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, పరిశ్రమను ఉద్యోగాల కల్పనకు, ముఖ్యంగా ఉద్యోగాల కల్పనకు చాలా ప్రోత్సాహాన్ని ఇచ్చే పరిశ్రమగా తాను చూస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. ఓఓఇ రంగం, అభివృద్ధి చక్రంలో వెనుకబడిన అట్టడుగు వర్గాలకు చెందిన అనేక మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది.

ప్లాస్టిక్ పరిశ్రమ నాణ్యతకు ప్రమాణంగా ఉద్భవించాలి, పెద్ద గ్లోబల్ మార్కెట్ వాటా దిశగా దాని మార్గాన్ని రూపొందించాలని మంత్రి పిలుపునిచ్చారు.

దిగుమతుల పరిమాణాన్ని తగ్గించి స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని మంత్రి పరిశ్రమకు సూచించారు. 17 బిలియన్ డాలర్ల దిగుమతుల పరిమాణం మనం పట్టుకోవటానికి స్పష్టమైన మార్కెట్ వేచి ఉందని చూపిస్తుంది అని మంత్రి అన్నారు. "వచ్చే 25 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ 7%-8% వృద్ధితో, రాబోయే 4-5 ఏళ్లలో ప్లాస్టిక్ పరిశ్రమ 100 బిలియన్ డాలర్ల పరిశ్రమగా మార్చడం సాధ్యమని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. మనం ఆ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

"ఈ రోజు ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్నందున మనం ఇప్పుడు గణనీయమైన వృద్ధిని చూడవలసి ఉంది, ఇది సరఫరా లంకెలలో భాగం. ప్లాస్టిక్ రంగంలో భారతదేశానికి అవసరమైన నైపుణ్యాలు, సామర్థ్యాలు ఉన్నాయి; మేము ప్రపంచంలో ఎక్కడి నుంచైనా పోటీని ఎదుర్కొనగలం" అని శ్రీ గోయల్ జోడించారు.

పరిశ్రమ పెద్దగా ఆలోచించి తమ ముద్రను ప్రపంచమంతా విస్తరించాలని మంత్రి కోరారు. "మేము ఇటీవల సంతకం చేసిన అరబ్ దేశాలు- ఆస్ట్రేలియా ఉచిత వాణిజ్య ఒప్పందాలు మీకు సమకాలీన రంగాలలో అవకాశాలను కలిగిస్తాయి, అయితే మనం అంతర్జాతీయ ప్రమాణాలను స్వీకరించినప్పుడు ఇది సాధ్యమవుతుంది, కాబట్టి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో పైపై ఎక్కువ వాటాను ఎలా పొందవచ్చో చూడండి" అని అన్నారు.

గోయల్ ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన ఆవశ్యకత నొక్కి చెప్పారు. సాంకేతికతను ఆధునికరించాలని, కార్యక్రమాల స్థాయిని పెంచాలని పరిశ్రమకు తన విజ్ఞప్తిని మంత్రి పునరుద్ఘాటించారు. "మన ఉత్పత్తులన్నీ ప్రపంచంలో రెండవ స్థానంలో ఉండకూడదు; దీర్ఘకాలంలో పరిశ్రమను నిలబెట్టడంలో సహాయపడే అధిక నాణ్యత ప్రమాణాలను మనం స్వీకరించాల్సిన సమయం ఇది. నిర్మాణ,ఆరోగ్య, సంరక్షణ రంగాల వంటి రంగాలు ప్లాస్టిక్ పరిశ్రమకు చాలా అవకాశాలను అందిస్తాయి; ఆటోమొబైల్ రంగం, విమాన రంగాలలో ఇంధన వినియోగాన్ని తగ్గించడంలో ప్లాస్టిక్‌లు సహాయపడతాయని మంత్రి జోడించారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని ఉటంకిస్తూ, పరిశ్రమ విదేశీ ఆశయాలను సాధించేందుకు విదేశీ మిషన్ల సహాయాన్ని మంత్రి హామీ ఇచ్చారు. "వాణిజ్యం, సాంకేతికత, పర్యాటక రంగాలను వారి కీలక పనితీరు సూచిక లో భాగంగా చూడాలని మా ప్రధానమంత్రి మా విదేశీ మిషన్లను ఆదేశించారు; స్థానిక వ్యాపారాలతో మిమ్మల్ని కనెక్ట్ చేయడానికి మా మిషన్ హెడ్‌లందరూ మీకు మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు.

ఈ రంగంలో సుస్థిరత కోసం గాలిస్తూ, భారతీయులకు పర్యావరణ స్నేహ ఉందని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. "ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, రీసైకిల్ చేయడం, పునర్వినియోగం చేయడం వంటి మార్గాలను రూపొందించడం చాలా ముఖ్యం, తద్వారా అది మన పర్యావరణ వాస్తవం తో గందరగోళం చెందదు. ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడం, తిరిగి ప్రాసెస్ చేయడం గురించి మనం తీవ్రంగా ప్రయత్నించాలి; ఒకసారి మనం దీన్ని చేయగలిగితే, అది ప్లాస్టిక్‌లను ఉపయోగించడంపై ప్రతికూలతను గణనీయంగా తగ్గిస్తుంది.

కోవిడ్-19 సమయంలో, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కొనసాగుతున్న ప్రపంచ పరిస్థితులలో సవాళ్లతో కూడిన లక్ష్యాలను సాధించడం కోసం పరిశ్రమలను ముఖ్యంగా ప్లాస్టిక్ పరిశ్రమను మంత్రి అభినందించారు.

గుజరాత్‌లోని మోర్బిలో 108 అడుగుల ఎత్తయిన హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:హనుమజ్జయంతి పర్వదినం నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్ లోని మోర్బిలో 108 అడుగుల ఎత్తయిన హనుమాన్ విగ్రహాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో మహామండలేశ్వరి కనకేశ్వరి దేవి మాత కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మోర్బిలో 108 అడుగుల ఎత్తయిన హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించి జాతికి అంకితం చేయడం ప్రపంచవ్యాప్తంగాగల ఆ చిరంజీవి భక్తులందరికీ ఆనందం కలిగించే సంఘటన అని ఆయన అభివర్ణించారు. ఇటీవలి కాలంలో భక్తజన సమూహాలతోపాటు ఆధ్యాత్మిక గురువుల నడుమ పలుమార్లు గడపడం తనకు ఎనలేని ఆనందం కలిగించిందని ఆయన అన్నారు. ఈ మేరకు ఉమియా మాత, మాత అంబ, అన్నపూర్ణ ధామంలను వరుసగా దర్శించుకునే అవకాశం కూడా లభించిందని హర్షం వ్యక్తం చేశారు. తనపై 'హరి కృప' ఉండటం వల్లనే ఇదంతా సాధ్యమైందని ప్రధాని పేర్కొన్నారు.

దేశం నాలుగు మూలల్లో ఇటువంటి నాలుగు విగ్రహాలను స్థాపించే ప్రాజెక్టు 'ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నదని ప్రధానమంత్రి అన్నారు. హనుమంతుల వారు తన సేవా స్ఫూర్తితో అందర్నీ ఏకం చేస్తాడని, ప్రతి ఒక్కరూ ఆయననుంచి ప్రేరణ పొందుతారని ఆయన వివరించారు. హనుమంతుల వారంటే ఆత్మగౌరవం, సాధికారత సాధించడంలో అడవుల్లో నివసించే సమాజాలు చూపిన శక్తికి చిహ్నమని చెప్పారు. ఆ మేరకు "ఒకే భారతం-శ్రేష్ఠ భారతం సూత్రానికి హనుమంతుల వారు ఎంతో కీలకం" అని పేర్కొన్నారు.

అదేవిధంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో, అనేక భాషలలో సాగే రామకథా గానం భగవంతునివట్ల భక్తిభావాన్ని ప్రోది చేసి, అందర్నీ ఒక్కతాటిపైకి తెస్తుందని ప్రధానమంత్రి విశదీకరించారు. శక్తిమంతమైన మన ఆధ్యాత్మిక వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలకు ఇది తిరుగులేని ఉదాహరణ అని స్పష్టం చేశారు. కాబట్టే బానిస యుగపు కష్టకాలంలో కూడా ప్రతి ఒక్కరిలో ఏకతాభావం వివిధ ప్రాంతాలను సమైక్యంగా నిలిపిందని వివరించారు. ఈ కృషే స్వాతంత్ర్యం కోసం ప్రతినబూనే విధంగా జాతీయస్థాయిలో ఏకీభావాన్ని బలోపేతం చేసిందని తెలిపారు. ఈ మేరకు "వేలాది ఏళ్లుగా ఒడుదొడుకులను దృఢంగా ఎదుర్కొనడంలో మన నాగరికత.. వారసత్వం ప్రధాన పాత్ర పోషించాయి" అని వివరించారు.

అలాగే "మన విశ్వాసం.. సంస్కృతి ప్రవాహంలో సామరస్యం.. సమానత్వం.. సమగ్రతలు అంతర్భాగం"గా ఉన్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. శ్రీరాముడు సర్వశక్తి సంపన్నుడు అయినప్పటికీ తన కర్తవ్య నిర్వహణలో ప్రతి ఒక్కరి బలాన్నీ ఏకీకృతం చేయడం ఇందుకు నిదర్శనమని ప్రధాని అభివర్ణించారు. ఆ విధంగా "సబ్కా సాథ్... సబ్కా ప్రయాస్'కు రామకథ ఉత్తమ ఉదాహరణ కాగా.. అందులో హనుమంతుల వారు పోషించిన పాత్ర ఎంతో ముఖ్యమైనది" అని శ్రీ మోదీ వివరించారు. అందరి కృషితోనే ఎంతటి దృఢ సంకల్పాన్నయినా నెరవేర్చడం సాధ్యమన్న స్ఫూర్తిని ఇది ప్రస్ఫుటం చేస్తున్నదని పేర్కొన్నారు.

అనంతరం గుజరాతీ భాషలో మాట్లాడుతూ- కేశవానంద్ బాపూను, మోర్బి పట్టణంతో ఆయనకుగల అనుబంధాన్ని ప్రధానమంత్రి గుర్తుచేసుకున్నారు. మచ్ఛూధామ్ ప్రమాదం సందర్భంగా హనుమాన్ ధామ్ పోషించిన పాత్రను ఆయన ప్రస్తావించారు. ఆనాటి అనుభవ పాఠాలే కచ్ భూకంపం దుర్ఘటన నుంచి కోలుకోవడంలో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. నేడు వర్ధమాన పరిశ్రమల కేంద్రంగా ఎదుగుతుండటం మోర్బి ప్రతిరోధక సామర్థ్యానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. జామ్ నగర్ లో ఇత్తడి పరిశ్రమ, రాజ్ కోట్ లో ఇంజనీరింగ్ తదితరాలను గమనించినప్పుడు, మోర్బిలో గడియారాల పరిశ్రమ 'సూక్ష్మ జపాన్'ను తలపిస్తుందని ఆయన పేర్కొన్నారు. యాత్రాధామ్ కథియవాడ్ ను పర్యాటక కూడలిగా మార్చిందని ప్రధాని గుర్తుచేశారు. అదే తరహాలో మాధవ్ పూర్ మేళా, రణ్ ఉత్సవం మోర్బి పట్టణానికి అపార ప్రయోజనాలు కల్పించాయని చెప్పారు. పరిశుభ్రత ఉద్యమంతోపాటు 'స్థానికం కోసం స్వగళం' కార్యక్రమ విజయం కోసం భక్తుల, సాధు సమాజాల తోడ్పాటు పొందడానికి ప్రాధాన్యమివ్వాలని ఈ సందర్భంగా శ్రీ మోదీ పునరుద్ఘాటించారు.

హనుమాన్‌జీ4ధామ్'' ప్రాజెక్టులో భాగంగా దేశం నాలుగు దిక్కులలోనూ ఏర్పాటుచేయ తలపెట్టిన నాలుగు విగ్రహాలలో ఇవాళ ఆవిష్కృతమైనది రెండో విగ్రహం. ఈ మేరకు పశ్చిమ దిక్కున మోర్బిలోని పరమ పూజ్య బాపూ కేశవానంద్ ఆశ్రమంలో ఏర్పాటు చేయబడింది. ఈ పరంపరలోని తొలి విగ్రహాన్ని 2010లో ఉత్తర దిక్కునగల సిమ్లాలో ఏర్పాటు చేశారు. ఇక దక్షిణ దిక్కుకు సంబంధించి ప్రస్తుతం రామేశ్వరంలో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

సింగరేణిలోకి వస్తే తరిమికొట్టాలి - ప్రభుత్వ విప్ బాల్క సుమన్

హైదరాబాద్, ఏప్రిల్ 18:బొగ్గు గనులను ప్రైవేటు పరం చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇకపై బీజేపీ నాయకులు సింగరేణిలోకి వస్తే తరిమి కొట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బాల్కసుమన్ పిలుపునిచ్చారు. సోమవారం మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కేసీఆర్ కు కృతజ్ఞత సభలో మాట్లాడుతూ చెన్నూరు ఎత్తిపోతల పథకానికి 1658 కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షణీయమని, ఇందుకుగాను నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎత్తిపోతల పథకంతో 98 వేల ఎకరాలకు సాగునీరందుతుందని, త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, సింగరేణి గనుల వద్దకు బీజేపీ నాయకులు వస్తే తరిమి కొట్టాలన్నారు. ఎన్నికలు వస్తే మత కల్లోలాలు సృష్టించడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. బీజేపీకి తెలంగాణలో కాంగ్రెస్ బీ టీం గా తయారైందని, హుజురాబాద్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తాకట్టు పెట్టాడన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇటీవల చేయించుకున్న సర్వేలో చెన్నూరులో తెరాస భారీ మెజార్టీతో గెలుస్తుందని స్పష్టమవడంతో రెండు పార్టీలు ఖంగుతిన్నాయన్నారు. అమిత్ షా కొడుకు అరబ్ షేక్ లతో వ్యాపారం చేస్తుంటే ఇక్కడ మాత్రం మత విద్వేషాలను రెచ్చగొట్టడం ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఏప్రిల్ 18:: అభివృద్ధి, సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లాలోని కోటగిరి మండలం ఎతొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. 2014 న తెలంగాణ రాష్ట్రం వచ్చే రోజుకి 34 లక్షల ఎకరాలలో వరి సాగు ఉండగా నేడు అది 1.04 కోట్లకు పెరిగింది.

దీనికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలేనని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ రంగానికి ఉచితంగా24 గంటల కరంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 30 లక్షల బోరు బావులు ఉన్నాయి. రాష్ట్రంలో కరంట్ కష్టాలు లేకుండా చేశామని స్పీకర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి కొరత లేకుండా ఉత్పత్తి, సరఫరా వ్యవస్థను పటిష్ట పరిచాం.కాకతీయుల కాలంలో తవ్వించిన చెరువులను మిషన్ కాకతీయ పథకం కింద ఇరవై వేల కోట్ల రూపాయలతో పూడిక తీయించి పటిష్టంగా చేయించామన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో ఆహార ధాన్యాలను రైతుల నుంచి సేకరించి ఈఅఎ ద్వారా అవసరమైన ప్రాంతాలలోని ప్రజలకు సరఫరా చేయడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది కొనుగోలు బాధ్యతల నుంచి తప్పుకుందని ఆరోపి ంచారు. రైతులు మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టిందన్నారు.

మే చివరినాటికి 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేయండి..

హైదరాబాద్, ఏప్రిల్ 18:వచ్చే నెలాఖరు నాటికి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధంగా ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి అవసరమైన డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను జూన్ 15 నాటికి అందుబాటులో ఉంచాలని సూచించారు. మిగతా రాష్ట్రాల తో పోలిస్తే తెలంగాణలో సీజన్ ముందే ప్రారంభవవుతుందని, దీంతో పక్కా ప్రణాళికతో అవసరమైన ఎరువులు అందు బాటులో ఉంచాలన్నారు. వానాకాలం ఎరువుల సరఫరాపై హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఎరువుల తయారీకి అవసరమైన ముడి సరుకుల కొరతను సాకుగా చూపి కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఎరువుల సరఫరాను జాప్యం చేస్తున్నదని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఏప్రిల్ 18:అభివృద్ధి, సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు.

జిల్లాలోని కోటగిరి మండలం ఎతొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. 2014 న తెలంగాణ రాష్ట్రం వచ్చే రోజుకి 34 లక్షల ఎకరాలలో వరి సాగు ఉండగా నేడు అది 1.04 కోట్లకు పెరిగింది.దీనికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలేనని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచితంగా24 గంటల కరంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 30 లక్షల బోరు బావులు ఉన్నాయి. రాష్ట్రంలో కరంట్ కష్టాలు లేకుండా చేశామని స్పీకర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి కొరత లేకుండా ఉత్పత్తి, సరఫరా వ్యవస్థను పటిష్ట పరిచాం.కాకతీయుల కాలంలో తవ్వించిన చెరువులను మిషన్ కాకతీయ పథకం కింద ఇరవై వేల కోట్ల రూపాయలతో పూడిక తీయించి పటిష్టంగా చేయించామన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో ఆహార ధాన్యాలను రైతుల నుంచి సేకరించి ఈఅఎ ద్వారా అవసరమైన ప్రాంతాలలోని ప్రజలకు సరఫరా చేయడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది కొనుగోలు బాధ్యతల నుంచి తప్పుకుందని ఆరోపి ంచారు. రైతులు మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టిందన్నారు.

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు

వరంగల్, ఏప్రిల్ 18: ఆరోగ్య తెలంగాణగా మారాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ మేళా ను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. మధుమేహం, రక్తపోటు, కంటి, చెవి, ముక్కు, గొంతు, ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి మాట్లాడారు. అనేక రకాల వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆరోగ్య మేళా దోహద పడిందని తెలిపారు. వైద్యుల కృషి, ప్రజల సహకారంతో కొవిడ్ మహమ్మారి నుండి రాష్ట్రం బయట పడిందన్నారు. భయం వీడి సాధారణ జనజీవనం మొదలైందన్నారు.

ఇంటర్ కాలేజీలపై కరోనా ప్రభావం..

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఫీజు రీయింబర్స్ మెంట్ సమయానికి ఇవ్వక, దానికి తోడూ గత రెండేళ్లలో కరోనా ప్రభావం ఇంటర్ ప్రైవేట్ కాలేజీలపై పడడంతో నిర్వహణ భారంతో వాటిని నడపలేక కొన్ని కాలేజీలు మూతపడే స్థితిలో ఉన్నాయి. నిర్వహణ ఖర్చులు, అప్పులు పెరిగిపోతుండటంతో మేనేజ్‌మెంట్లు కళాశాలలను అమ్ముకుంటున్నాయి. ముఖ్యంగా రూరల్, గ్రేటర్ హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న కాలేజీలు మూసివేసే పరిస్థితికి చేరుకున్నాయి. జూనియర్ కాలేజీల సంఖ్య రానురాను క్రమంగా తగ్గిపోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కాలేజీలు 1564 ఉన్నాయి. ఇందులో 100 నుంచి 150 మూతపడేందుకు ప్రస్తుతం సిద్ధంగా ఉన్నట్లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల సంఘం నేతలు చెప్తున్నారు. వీటిని కొనేందుకు కార్పొరేట్ కాలేజీలు ముందుకు వస్తుండటంతో త్వరలోనే ఇవి వారి చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంటర్, డిగ్రీ కాలేజీల బకాయిలు 2020-21లో సుమారు రూ.300 కోట్ల వరకు, 2021-22లో దాదాపు రూ.2600 కోట్లు ఉన్నట్లు తెలిసింది.

ఒకవైపు కళాశాల నిర్వహణ భారం, విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను ప్రభుత్వం సకాలంలో చెల్లించడంలేదు. దాంతో అటు ప్రైవేట్ కళాశాలలకు, ఇటు విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు. మరోవైపు విద్యార్థుల నుంచి ఫీజులు కూడా సకాలంలో వసూలు కావడం లేదని ఆవేదన వ్యక్తం

పోలీస్ స్టేషన్ల పరిపాలన అధికారులకు శిక్షణ

కరీంనగర్ , ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పరిపాలన అధికారులకు సోమవారంనాడు కమిషనరేట్ కేంద్రంలో శిక్షణా కార్యక్రమం జరిగింది

ఈ సందర్భంగా ఆ విభాగం ఇన్చార్జి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లోని అన్ని విభాగాల పనితీరును ప్రతిరోజు పరిపాలన అధికారులు సమీక్షించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి రెండు ధ్రువీకరణలను జత చేస్తూ ఈఇబినిబ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫిర్యాదులు స్వీకరించే సందర్భంలో చిరునామా, ఫోన్ నెంబర్లు సరి చూసుకోవాలని తెలిపారు. డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ వేగవంతంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ విభాగాల పనితీరును లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే నిపుణులను సంప్రదించాలి సూచించారు

భక్తుల దాహార్తికై మజ్జిగ పంపిణీ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి):: శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం విచ్చేసిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు 17వ వార్డు పరిధిలో బొల్లే ఎర్రన్న ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లె ఎర్రన్న మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మజ్జిగ పంపిణీ చేయడం పట్ల భక్తులు, పట్టణ ప్రముఖులు బొల్లే ఎర్రన్నకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మారం ప్రవీణ్, శీలం విజయ్ యాదవ్ సారయ్య, ధమ్మా గంగాధర్, అంజి, లాస్మయా, తిరుపతి, పార్థ రాములలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జిగా పులి రాంబాబు ఎంపిక పట్ల హర్షం

ఘనంగా సన్మానించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శేఖర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జిగా వేములవాడ పట్టణానికి చెందిన పులి రాంబాబు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పులి రాంబాబు గౌడ్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేఖర్ గౌడ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ పరిధిలో పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, రిక్కముల్ల మనోజ్ కుమార్ చేనేత విభాగం అధ్యక్షుడు, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి, తంగళ్లపల్లి మండల అధికార ప్రతినిధి పంజా బాలరాజు, ఎస్సి సెల్ ప్రధాని కార్యదర్శి మిద్దె ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యాన్ని అందజేసిన ఎంపిటిసి గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మేడి చెలిమెల అనిల్ కుమార్ ఇటీవల అకస్మాత్తుగా మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గుర్తు చేసుకుంటూ మనోవేదనకు గురి అయ్యానని రుద్రవరం ఎంపిటిసి గాలి పెల్లి సువర్ణ స్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు . ,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని సానుభూతి తెలియజేస్తున్నట్టు ఆయన అన్నారు . అలాగే 25 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటి చెప్పారు .ఈ కార్యక్రమంలో కాసర్ల అరుణ్ కుమార్ పాలోజి శ్రీనివాస్ గొల్లపెల్లి కనుకచరి మారుపక శ్రీనివాస్ పాల్గొన్నారు

ఈ ఏడాది విద్యం, వైద్యంపైనే కేసీఆర్ దృష్టి పెట్టారు: మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, ఏప్రిల్ 18:: జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్లో వెల్స్ ఫార్గో, యునైటెడ్ వే స్వచ్ఛంద సంస్థల సహకారంతో 70 లక్షల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్, కోవిడ్ -19 రోగుల చికిత్స కోసం నిర్మించిన అత్యధునాతన 36 పడకల భవనాన్ని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకరరావు మరో మంత్రిసత్యవతిరాథోడ్ కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ వైద్య సదుపాయాలు కల్పించిన స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.ఏడేళ్ల కింద ఈ ప్రాంతం ఎలా ఉండేది ఇపుడు ఎలా ఉంది అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.గతంలో ఇక్కడ తాగునీటి, సాగునీటి, కరెంట్ కష్టాలు ఉండేవి. ఇపుడు సన్య శ్యామలం అయ్యింది.ఈ ఏడాది విద్య, వైద్యం మీద సీఎం కేసిఆర్ దృష్టి పెట్టారు.మహబూబాబాద్ కు మెడికల్ కాలేజీ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ వచ్చింది.రేపు రాబోయే రోజుల్లో ఇంకా ఛాలెంజ్ గా పని చేసి ప్రభుత్వ హాస్పిటల్స్ ను బాగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా వరంగల్ లో 1100 కోట్ల రూపాయలతో హాస్పిటల్ కడుతున్నారు.సీఎం కేసిఆర్ మహబూబాబాద్ జిల్లా రూపు రేఖలు మార్చారని అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ ఇక్కడి ప్రజల కోసం 36 పడకల భవనం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసిఆర్ నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో కూడా హైదరాబాద్ లో ఉండే వైద్య వసతులు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీలు వచ్చాయి.ఏరియా హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేసుకున్నాం. టీ. డయాగ్నస్టిక్ కేంద్రం ప్రారంభం చేసుకుని అనేక విలువైన పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు.

30 ఐసీయు బెడ్లు ఉన్నాయి. అత్యాధునిక వసతులు ఉన్నాయి. కార్పొరేట్ వైద్యానికి తగ్గకుండా ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ఎంపీ మాలోతు కవిత, జెడ్పీ చైర్ పర్సన్ కుమారి బిందు, ఎమ్మెల్సీ తక్కెల్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

తొర్రూర్‌లో ఆరోగ్య మేళాను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, ఏప్రిల్ 18:: జిల్లాలోని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంగా వైద్య శిబిరాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ కె.శశాంకతో కలిసి ప్రారంభించారు. ఆరోగ్య మేళాలో ఏర్పాటు చేసిన 11 స్టాల్స్ ను సందర్శించి అందిస్తున్న వైద్య వివరాలు, వాటి ప్రత్యేకతలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన వైద్యం అందించాలని మంత్రి వైద్య అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో భాగంగా మధుమేహం, రక్తపోటు, క్షయ, కంటి, చెవి, ముక్కు, గొంతు పరీక్షలు, దంత, చర్మ సంబంధిత వ్యాధులకు, కుష్టు, మలేరియా, అంధత్వ నివారణ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

మాతా శిశు సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ, పొగాకు వినియోగం దుష్ఫలితాలు, అంధత్వ నివారణ పై అవగాహన కల్పినీచి, ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. మెగా క్యాంప్ లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి శాశ్వత హెల్త్ కార్డు అందజేస్తారని మంత్రి పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కష్టకాలంలో రైతన్నలకు అండగా ఉండేది అతనొక్కడే : ఎమ్మెల్యే చిరుమర్తి

నల్లగొండ, ఏప్రిల్ 18:: కష్టకాలంలో ఉన్నరైతన్నలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం కేసీఆర్ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు, అక్కెనపల్లి, నక్కలపల్లి, షాపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు కేసీఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేసి పటాకులు కాల్చి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం మొండికేసినా తెలంగాణ రైతన్న నష్టపోవద్దని సీఎం కేసీఆర్ ప్రతి గింజను కొనుగోలు చేస్తురన్నారు. రైతు నాయకుడు కేసీఆర్ రైతన్నల సంక్షేమం కోసం ఏనాడు కూడా వెనకాడలేదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం రైతన్నను ఆగం చేసినా ఖర్చును లెక్కచేయకుండా రైతు ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షాన ఉన్నాడని తెలిపారు.రాజకీయలబ్ధి కోసమే బీజేపీ నాయకులు తెలంగాణ రైతన్నను ఆగం చేసారని మండిపడ్డారు. పనిపాట లేని ప్రతిపక్షాలు సిగ్గులేకుండా యాత్రలు, దీక్షలు చేస్తున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేని దద్దమ్మలు రాష్ట్ర బీజేపీ నాయకులని ఎద్దేవా చేశారు. ఇప్పటికి, ఎప్పటికి రైతన్నను కడుపులో పెట్టుకొని కాపాడుకునేది కేవలం కేసీఆర్ మాత్రమే అని ఆయన స్పష్టం చేసారు.

పోలీస్ శాఖలో భారీ నోటిఫికేషన్!

హైదరాబాద్, ఏప్రిల్ 18: పోలీస్ శాఖలో భారీ నోటిఫికేషన్ రానున్నదని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్పీఆర్బీ) చైర్మన్ వీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. భారీ స్థాయిలో పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని వెల్లడించారు. అతి త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడనున్నాయని, అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రిపరేషన్ ప్రారంభించుకోవాలని సూచించారు. అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టేందుకు బోర్డు సిద్ధంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వం వయోపరిమితిని మూడేం ర్లు పెంచటం అభ్యర్థులకు గొప్ప అవకాశమని చెప్పారు. ఈ సారి అన్ని ఉద్యోగాలకు కలిపి 7 లక్షలకు పైనే దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నట్టు వివరించిన ఆయన.. 'నమస్తే తెలంగాణ' ద్వారా అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

2018 రిక్రూట్‌మెంట్ స్థాయిలోనే ఇది ఉండబోతున్నది. అప్పుడు 18 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశాం. ఇప్పుడు కూడా దాదాపు ఆ స్థాయిలోనే రిక్రూట్‌మెంట్ ఉంటుంది. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని పక్కాగా ముందుకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించుకొంటున్నాం. ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లతో బోర్డు సిద్ధంగా ఉన్నది.

అభ్యర్థులూ.. వెంటనే ప్రిపరేషన్ ప్రారంభించండి

భారీ సంఖ్యలో పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభు త్వం అనుమతి ఇచ్చింది. నోటిఫికేషన్ అతి త్వరలోనే విడుదల కానున్నది. అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రిలిమ్స్ కోసం ప్రిపరేషన్ ప్రారంభించుకోవాలి. ఫిజికల్ ఈవెంట్స్‌కు కూడా ప్రాక్టీస్ ప్రారంభిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయి. ఇప్పటి నుంచే ప్రిలిమ్స్‌తోపాటు ఫిజికల్ ఈవెంట్స్ ప్రిపరేషన్‌కు కొంత సమయం పెట్టుకోవాలి.

పూర్తి స్థాయిలో సాంకేతికతను వాడుకొంటాం

ఎస్సై, కానిస్టేబుల్, ఇతర క్యాటగిరీల పోస్టుల భర్తీలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచుతాం. దీనివల్ల రిక్రూట్‌మెంట్‌లో సమయం ఆదా అవుతుంది. మనిషి ప్రమేయం లేకుండా చేసి మరింత పారదర్శకత పెంచుతాం. అభ్యర్థుల్లో అది భరోసా పెంచుతుందనేది మా ఉద్దేశం. ఫిజికల్ ఈవెంట్స్‌కు సమయం ఉన్నందున గతంలో మాదిరి ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీ తరహాలో మరింత నాణ్యత పెంచే టెక్నాలజీని తేవాలని ఆలోచిస్తున్నాం. ఏ తరహా టెక్నాలజీ వాడబోతున్నామన్నది మీరు భవిష్యత్తులో చూస్తారు.

అక్రమార్కులను నమ్మి మోసపోవద్దు

అన్ని దశల్లోనూ సాంకేతికతను వాడుతూ నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నాం. ప్రతి దశలో అభ్యర్థుల ఫలితాలు వారికి తెలుస్తాయి. ఫిజికల్ ఈవెంట్స్ తర్వాత కూడా వారికి రీడింగ్‌లు చూపించి నంతకాలు తీసుకొంటాం.

ప్రవేశ పరీక్షల్లోనూ బయోమెట్రిక్ విధానం ఉంటుంది. ఓఎంఆర్ షీట్లు సైతం ఇస్తాం. ఇంత పకడ్బందీగా ప్రక్రియ కొనసాగుతున్నందున ఎక్కడా అవకతవకలకు ఆస్కారం ఉండదు. ఎవరైనా పోలీస్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెడితే మోసపోవద్దు. అలాంటి వారి సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకొంటాం.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మన టెక్నాలజీ

పోలీస్ ఉద్యోగాల భర్తీలో తెలంగాణ పోలీస్ శాఖ వాడుతున్న సాంకేతికత, అనుసరిస్తున్న పారదర్శక విధానాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయి. సీసీ కెమెరాల వాడకం మొదలు ప్రతి దశలో అభ్యర్థుల బయోమెట్రిక్ తప్పనిసరి చేయడం, ఫిజికల్ ఈవెంట్స్, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్‌పుట్ వేసినప్పుడు ఆ దూరాలను డిజిటల్ థియోడలైట్స్ పరికరాలతో కొలవటం, ఆ కొలతలు నేరుగా కంప్యూటర్‌లో నిక్షిప్తం అవటం వంటి సాంకేతికతలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ వంటి కేంద్ర బలగాల రిక్రూట్‌మెంట్‌లోనూ ఇంత టెక్నాలజీ వాడటం లేదు.

పవిత్ర రంజాన్ మాసంలో హీర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం..

120 మంది పట్టణ, ఉమ్మడి జిల్లా మస్జిద్ ల ఇమామ్.. మౌజ్జన్ లకు వంట సామాగ్రి, దుస్తులు పంపిణీ..

సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కండి..

హీర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ పిలుపు...

కరీంనగర్ , ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): పవిత్ర రంజాన్ మాసంలో సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యులు కావాలని హిర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ.. మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని 18వ డివిజన్ రేకుర్తిలోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో కరీంనగర్ నగరంలోని, ఉమ్మడి జిల్లాలోని అనాథలకు, వితంతువులకు, నిరుపేదలతో పాటు కరీంనగర్ పట్టణ, ఉమ్మడి జిల్లాలోని మస్జిద్ లలో పనిచేస్తున్న 120 మంది ఇమామ్, మౌజ్జన్ లకు 2వేల విలువ చేసే బియ్యం, వంట సామగ్రితో పాటు ఇమామ్ ల సమస్త కుటుంబ సభ్యులందరికీ పండుగ దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ...గత 10 సంవత్సరాలుగా హీర ఫౌండేషన్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి వేదికగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం 1000కి పైగా పేద కుటుంబాల్లో బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, బక్రీద్ మాసంలో సైతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లు నిర్మించి, ఇమామ్ లను ఏర్పాటు చేసి వారికి నెలవారీ జీతాన్ని అందించడం జరుగుతుందన్నారు.

వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో చల్లని నీటి కోసం ఫ్రిజ్ లను సమకూర్చడం, ఖాదీయానీ లు గ్రామాల్లో అడుగు పెట్టకుండా గ్రామీణ ముస్లిం లను చైతన్య పరుస్తూ, ఇస్లామీయ సాంప్రదాయాలను పాటించేలా, ఇజ్తేమా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరమత సహనం, కుల, మత, వర్గ, భేదా లేని నవ సమాజ నిర్మాణానికి హీర ఫౌండేషన్ కరీంనగర్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ వేదికగా విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. హీర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర యజ్ఞంలో..సేవా కార్యక్రమాల్లో విరివిగా దాతలు విరాళాలు అందించి, హీర ఫౌండేషన్ కు తోడ్పాటునందించాలని, ప్రతి ఒక్కరూ హీర ఫౌండేషన్ లో భాగస్వాములు కావాలని ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి, కరీంనగర్ పట్టణ ముస్లింలకు ఈ నందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సభ్యులు హాఫిజ్ షేక్ అహ్మద్ నియాజీ, కలీం షరీఫ్, హాఫిజ్ ఫరీదుద్దిన్ నియాజీ, హాఫిజ్ ఇమ్రాన్, మౌలానా జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

డా.బీఆర్ అంబేద్కర్ భవన్‌ను ప్రారంభించిన మంత్రులు కొప్పుల, ఐకే రెడ్డి

నిర్మల్, ఏప్రిల్ 18:: జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో నిర్మించిన నూతన అంబేద్కర్ భవన్ ను ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎకరం విస్తీర్ణంలో రూ. 5 కోట్ల వ్యయంతో విశాలమైన భవనాన్ని నిర్మించారు. సుమారు 2 వేల మంది కూర్చునేలా ఆడిటోరియాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మల్‌లో నిర్మించిన అంబేద్కర్ భవనం తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవనుంది.

ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి కూలింగ్- గ్లాసెస్ అందజేత ..

వరంగల్, ఏప్రిల్ 18: వరంగల్ పోలీస్ కమిషనర్ ఆఫీస్‌లో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎండలో డ్యూటీ చేస్తున్నా ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత బాగా ఉంటుంది కాబట్టి కూలింగ్ గ్లాసెస్ ట్రాఫిక్ సిబ్బంది ఉపయోగించుకోవాలని సిపి సూచించారు. కార్యక్రమంలో డిసిపి పుష్పలత , ట్రాఫిక్ ఏసీబీ బాలస్వామి , ట్రాఫిక్ సీఐలు నరేష్ కుమార్, వెంకటేష్ కుమార్, కే. రామకృష్ణ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీకెఎం కన్వొకేషన్ సెర్మనీ 2022ను నిర్వహించిన ఎస్ఎమ్ఐఎమ్ఎస్

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఎస్‌వీకెఎం యొక్క నర్సీ మాంజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఎస్ఎమ్ఐఎమ్ఎస్ హైదరాబాద్ క్యాంపస్ తమ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎస్‌బీఎం) ఎంబీఏ మరియు పీజీడీఎం ప్రోగ్రామ్‌ల కోసం 11వ కన్వొకేషన్ డే 2022ను తమ జడ్చర్ల క్యాంపస్‌లో నిర్వహించింది. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా జీఎంఆర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎంఆర్ఓస్‌బీ) సీఈఓ అశ్వని లోహోనీ ; గౌరవ అతిథిగా గూంజ్ , గ్రామ్ స్వాభిమాన్ వ్యవస్థాపక డైరెక్టర్ అన్ను గుప్తా పాల్గొన్నారు.ఈ వేడుకలలో ఎస్‌వీకెఎం యొక్క ఎన్ఎంఐఎంఎస్ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ రమేష్ భట్ ; ఎస్‌వీకెఎం యొక్క ఎన్ఎంఐఎంఎస్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ మీనా చింతమనేని ; ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ క్యాంప్స్ డైరెక్టర్ డాక్టర్ తపన్ పాండా; ఎస్‌బీఎం, ఎన్ఎంఐఎంఎస్ ప్రోగ్రామ్ చైర్ డాక్టర్ జి.రాధాకృష్ణ మరియు ఎగ్జిక్యూటివ్ పీజీడీఎం, ఎన్ఎంఐఎంఎస్, హైదరాబాద్ క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ వైఎల్ఎన్ కుమార్ తో పాటుగా ఫ్యాకల్టీ, బోర్డ్ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సంతోషకరమైన సందర్భంలో , ఈ సంవత్సరం ఈ క్యాంపస్‌లో రెసిడెన్షియల్ సదుపాయాలను ప్రారంభించారు. దీనితో పాటుగా సీటీఏఆర్ఏ (సెంట్రలైజ్డ్ ట్రైనింగ్ అకాడమీ ఫర్ రైల్వే ఎక్కౌంట్స్) మరియు రక్షణ మంత్రిత్వ శాఖ (ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్)తో అవగాహన ఒప్పందం కూడా చేసుకుంది.ఈ సంతోషకర సమయాన్ని వేడుక చేస్తూ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ రమేష్ భట్, విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయగా, ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ మీనా చింతమనేని ఈ ప్రక్రియను నిర్వహించారు.ఈ కన్వొకేషన్ వేడుకలలో అవార్డులను అందజేసిన అనంతరం ఎస్‌వీకెఎం యొక్క ఎన్ఎంఐఎంఎస్ గౌరవనీయ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ రమేష్ భట్ మాట్లాడుతూ " ఎన్ఎంఐఎంఎస్ యొక్క హైదరాబాద్ క్యాంపస్ , టీ హబ్‌తో బంధం కొనసాగిస్తుండటంతో పాటుగా విద్యార్థులు, ఫ్యాకల్టీల నడుమ వ్యవస్థాపక ఆలోచనలను వృద్ధి చేస్తుంది.

బిపిపి యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రతినిధులతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 18:సన్నారియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ ఈరోజు (ఏప్రిల్ 18) సోమాజిగూడలోని హోటల్ పార్క్‌లో బిపిపి యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రతినిధులతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి వివిధ స్టేక్‌హోల్డర్స్ హాజరయ్యారు మరియు వారు బిపిపి విశ్వవిద్యాలయ ఉన్నత స్థాయి ప్రతినిధులతో సంభాషించారు.లండన్ కు చెందిన బిపిపి గ్రూప్‌లో భాగం అయిన బిపిపి విశ్వవిద్యాలయం స్వంతంగా డిగ్రీ అవార్డ్ చేయగల అధికారాలను కల్గిన ఒక ప్రత్యేక చట్టపరమైన సంస్థ. అంకితమైన మేనేజ్‌మెంట్ టీమ్‌తో, ఇది గవర్నెన్స్, ఎడ్యుకేషనల్ ప్రొవిజన్, రిసోర్సింగ్ మరియు క్వాలిటీ అష్యూరెన్స్ యొక్క ఉన్నత ప్రమాణాలను కలిగి ఉంటుంది. యూనివర్సిటీ ప్రతినిధులు యూనివర్శిటీ అందిస్తున్న వివిధ కోర్సుల గురించి హాజరయిన స్టేక్‌హోల్డర్స్‌కు తెలియజేశారు. విశ్వవిద్యాలయం కేవలం అకడమిక్ గానే కాకుండా ఉపాధి అవకాశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రతినిధులు చెప్పారు. రస్సెల్ గ్రూప్ చేసిన 24 ప్రముఖ విశ్వవిద్యాలయాల గ్రాడ్యుయేట్ ఫలితాల సర్వేలో, బిపిపి విశ్వవిద్యాలయం పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు అధిక నైపుణ్యం కలిగిన వృత్తులలో ఉపాధిలోకి వెళ్లి 1వ స్థానంలో నిలిచింది. 2007లో, బిపిపి విశ్వవిద్యాలయం యూకేలో డిగ్రీ అవార్డ్ చేయగల అధికారాలను పొందిన మొట్టమొదటి పబ్లిక్ యాజమాన్య సంస్థగా చరిత్ర సృష్టించింది. సన్నారియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ గత ఇన్‌టేక్ సమయంలో 1000 కంటే ఎక్కువ మంది విద్యార్థులను బిపిపి యూనివర్శిటీకి ఎటువంటి ఫిర్యాదు, ఇబ్బందులు మరియు అవంతరాలు లేకుండా పంపారు.